www.aksharadarbar.com
బుధవారం 22, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :93 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

శ్రీవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

స్వాగతం పలికిన అధికారులు

02

కరెంట్ కాక

అంధకారంలో ఎంజీఎం

- విద్యుత్ సరఫరాలో అంతరాయం
- డయాలసిస్ బాధితులకు తప్పని తిప్పలు
- ఇబ్బంది పడ్డ రోగులు, వారి సహాయకులు
- వైద్య సేవలందించడంలోనూ ఆసుపత్రి సిబ్బందికి ఇక్కట్లు
- విచారణకు ఆదేశించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- 24 గంటల్లో నివేదిక సమర్పించాలన్న మంత్రి
- వారంలో రాష్ట్రంలోని ఆసుపత్రుల పరిస్థితిపై నివేదిక పంపించాలన్న రాజనర్సింహ
- వైద్యశాలను సందర్శించిన కలెక్టర్

02

సాధారణంగా అన్ని ఆసుపత్రుల్లో మందుల కొరత.. సిబ్బంది లేమి సమస్య ఉంటుంది. కానీ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో కరెంట్ సమస్య పట్టి పీడిస్తున్నది. మంగళవారం సాయంత్రం సుమారు 5గంటల నుంచి రాత్రి పది గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దాదాపు ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వరంగల్ నగరానికి పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎంజీఎం సేవలపై నిలదీశారు. ఐదు గంటల పాటు కరెంట్ లేకపోతే ఎమర్జెన్సీ వార్డుల్లోని రోగుల పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. నవజాత శిశు చికిత్స కేంద్రంలోని పిల్లల ఆరోగ్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మార్పు అంటే ఇదేనా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విషయం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వరకు వెళ్లింది. ఆయన వెంటనే వైద్య ఆరోగ్య కుటుంబసంక్షేమ శాఖ కార్యదర్శి, వైద్య విద్య సంచాలకులతో సమీక్ష జరిపారు. సంఘటనపై విచారణ జరిపి 24గంటల్లో నివేదిక ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. వారం రోజుల్లో రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల పరిస్థితిపై నివేదిక సమర్పించాలని రాజనర్సింహ ఆదేశాలు ఇచ్చారు. వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిపై ఆరా తీశారు. కరెంట్ లేకపోవడంతో మిగితా వార్డులకన్నా డయాలసిస్ విభాగంలోని బాధితులకు చాలా ఇబ్బంది పడ్డారు. - అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

చెరువును మింగేస్తున్నారు..!

- 'శ్యామల' తటాకంపై కబ్జాదారుల గురి
- అధికారం ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలోకి నేతలు
- అధికారాన్ని అడ్డుపెట్టుకొని యథేచ్ఛగా కబ్జా

02

ఖాళీ స్థలం ఎక్కడ కనిపిస్తే అక్కడ వాలిపోతున్నారు కబ్జాకోరులు. ఏ స్థలమైనా ఇట్టే లాగేసుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ కండువా కప్పేసుకుంటున్నారు. దర్జాగా భూదందాలకు దిగుతున్నారు. తాజాగా 'శ్యామల' చెరువుపై భూ దాహం తీరని వారి కన్నుపడింది. గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ పరిధిలోని హసన్ పర్తి మండలం భీమారంలోని శ్యామల చెరువును కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. కబ్జాదారులు గతంలో బీఆర్ఎస్ లో ఉండి ఇటీవల కాలంలో అధికార పార్టీలో చేరారు. భూ దందాల కోసమే అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో వాలిపోతున్నారు. అంతే కాకుండా గతంలో చేసిన కబ్జా భూములను కాపాడుకోవచ్చని ఆ నేతల ముందస్తు ఆలోచన. ఇప్పటికైనా చెరువు స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

– అక్షర దర్బార్, హనుమకొండ

పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై భార్య ఆందోళన

ఎస్సై నాగరాజును సస్పెండ్ చేసిన ఐజీ రంగనాథ్

04

సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ

04

విద్యావంతుడు రాకేశ్ రెడ్డిని గెలిపించండి

- పట్టభద్రులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- వరంగల్, హనుమకొండ, నర్సంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం

03